



సమీక్షా సమావేశంలో రాష్ట్ర ప్రణాళిక విభాగం ప్రభుత్వ కార్యదర్శి విజయ్ కుమార్

పేదల జీవన స్థితిగతులను మెరుగుపరచాలి

ప్రజాశక్తి - చిత్తూరుఅర్బన్

రాష్ట్ర ప్రజల ఆర్థిక స్థితిని అభివద్ధి చెందిన దేశాల ప్రజల స్థాయికి చేర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం సుస్థిర అభివద్ధి లక్ష్యాలకు అను గుణంగా నవరత్నాలు అమలు చేస్తుందని రాష్ట్ర ప్రణాళిక విభాగం ప్రభుత్వ కార్యదర్శి విజయ్ కుమార్ జి. ఎస్ ఆర్ కె ఆర్. పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా సచివాలయం లోని సమావేశ మందిరంలో రాష్ట్ర ప్రణాళిక విభాగం ప్రభుత్వ కార్యదర్శి జిల్లా కలెక్టర్ యం. హరినారాయణన్ కలిసి సుస్థిర అభివద్ధి లక్ష్యాలు సాధన, స్పందన, గడపగడపకు మన ప్రభుత్వం, ఎంపీ లార్డ్స్ నిధుల వినియోగం తదితర అంశాలపై జిల్లా స్థాయి అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశంలో కలెక్టర్‌తో పాటు జాయింట్ కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్, అడిషనల్ ఎస్పీ జగదీష్, డిఆర్ఓ ఎన్ రాజశేఖర్, జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ కార్యదర్శి మాట్లాడుతూ ప్రధానంగా విద్యా, వైద్య రంగాల అభివద్ధి తోపాటు, పేదరికం నుండి ఎన్నో కుటుంబాలను ఆర్థికంగా అభివద్ధి చేసేందుకు నవ రత్నాలను ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. రాష్ట్ర ప్రజల సామాజిక, ఆర్థిక అంశాల్లో మార్పు తెచ్చేలా పథకాల అమలు తీరు ఉండాలన్నారు. పోషకాహారం తీసుకోకపోవడం వల్ల చిన్నారుల్లో ఎదుగుదల లోపం, బరువు లేకపోవడం వంటి సమస్యలు ఉత్పన్నమవుతాయని, దీనిని నివారించేందుకు రాష్ట్ర ప్రభుత్వం గర్భిణులకు, బాలింతలకు వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ కిట్ ను అందజేస్తోందన్నారు. స్పందనలో అందిన అర్జీలకు నిర్ణీత సమయంలో పరిష్కారం చూపుతూ అర్జీదారునికి సరైన సమాధానం ఇవ్వాలని సూచించారు.

కలెక్టర్ వివరిస్తూ.. జిల్లాలో సుస్థిర అభివద్ధి లక్ష్యాల సాధనకు వైద్య ఆరోగ్యశాఖ, స్త్రీ సంక్షేమ శాఖ, విద్యాశాఖ సమన్వయంతో పనిచేసేలా చర్యలు చేపట్టామన్నారు. ప్రధానంగా బరువు, ఎత్తు తక్కువ ఉన్న పిల్లలను చిన్నపిల్లల డాక్టర్ వద్ద వైద్య పరీక్షలు నిర్వహించి వారికి ప్రస్తుతం అందిస్తున్న పోషకాహారంతో పాటు అదనంగా పోషకాహారం ను అందించడం, వైద్య సలహాలను పాటించేలా చర్యలు చేపట్టడం జరుగుతున్నదని, ఫ్యామిలీ డాక్టర్ విధానంను పటిష్టంగా అమలుచేస్తున్నామని, గర్భవతులలో, బాలింతలలో,చిన్న పిల్లలలో రక్తహీనత నివారణకు అవసరమైన వైద్యం, పౌష్టికాహారాన్ని అంగన్వాడీ కార్యకర్తలు, ఏఎన్ఎం ద్వారా అందిస్తున్నామన్నారు. జిల్లాలో 5,651 గర్భిణీలలో అనీమియా ఉండగా, 3087 మందికి వై ఎస్ ఆర్ సంపూర్ణ పోషణ కిట్ పొందుతున్నారని తెలిపారు. పి.ఆర్, ఆర్ అండ్ బి ఎస్ఈ లు దేవానందం, చంద్రశేఖర్ రెడ్డి, జెడ్పిసిఈఓ ప్రభాకర్ రెడ్డి, డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ ప్రకాశం, డి సి హెచ్ ఎస్ డాక్టర్ నాయక్, డిఆర్డిఏ, డ్వామా పిడిలు తులసి,గంగా భవాని పాల్గొన్నారు.





'యువ'గళంలో... 'పసి'గళం

యువగళం @ 100 కిలోమీటర్లు

బంగారుపాళ్యంలోనూ సభ అడ్డగింత

భవనం పైనుంచి నారా లోకేష్ ప్రసంగం

రెండు వాహనాలు సీజ్ చేసి తరలింపు

ప్రజాశక్తి - బంగారుపాళ్యం

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన 'యువగళం' పాదయాత్ర శుక్రవారానికి ఎనిమిదో రోజుకు చేరుకుంది. చిత్తూరు జిల్లా బంగారుపాళ్యం మండలంలోనికి అడుగు పెట్టింది. ఈ సందర్భంగా వంద కిలోమీటర్లు పూర్తయిన సందర్భంగా అక్కడ శిలాఫలకాన్ని ప్రతిష్టించి, డయాలసిస్ రోగులకు తమవంతు సాయంగా వైద్య సామగ్రిని అందజేశారు. శేషాపురం గ్రామంలో చిట్టి భార్య హేమ ప్రమాదంలో కాళ్లు పోగొట్టుకోవడంతో పార్టీ తరపున ఆర్థిక సాయం చేసి ఆదుకుంటామని చెప్పారు. గ్రామానికి చెందిన లోకేష్ కరోనా కారణంతో మృతిచెందడంతో అనాధలైన ఇద్దరు పిల్లలకు ఎన్టీఆర్ ట్రస్టు ద్వారా విద్యకు అవసరమైన ఏర్పాట్లు చేస్తామని హామీ ఇచ్చారు.

పలమనేరులో అడ్డుకున్నట్లే బంగారుపాళ్యంలోనూ నారా లోకేష్ యువగళం వాహనానికి అనుమతి లేదని అడ్డుకునే ప్రయత్నం చేశారు. దీంతో కాసేపు ఉద్రిక్త పరిస్థితి చోటు చేసుకుంది. తోపులాట జరిగింది. టిడిపి శ్రేణులు రోడ్డుపైనే బైఠాయించి పోలీసులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. పోలీసు జులుం నశించాలని, జగన్మోహన్‌రెడ్డి డౌన్‌డౌన్ అంటూ నినాదాలు చేశారు. ఎంతకీ పోలీసులు సభకు అనుమతి ఇవ్వకపోవడంతో నారా లోకేష్ హుటాహుటిన దగ్గరలో రోడ్డు పక్కన ఉన్న భవనాన్ని ఎక్కి ప్రసంగించారు. పోలీసులు అడ్డుకుంటే యువగళం ఆగదని, ఎక్కడినుంచైనా తాను 'యువగళాన్ని' వినిపిస్తానన్నారు. యువగళానికి వస్తున్న 'స్పందన' చూసి పెద్దిరెడ్డికి భయం పట్టుకుందని, అందుకే అడుగడుగునా అడ్డుకుంటున్నారని మండిపడ్డారు. తన డైరీలో ఆటంకాలన్నీ నోట్ చేసుకుంటున్నానని, ఖచ్చితంగా అంతకు అంత చెల్లిస్తానన్నారు. స్పీకర్లు ఉండే రెండు వాహనాలకు గంగవరానికి పోలీసులు సీజ్ చేసి తరలించారు.

శుక్రవారం మండలంలోని మొగిలి గ్రామం నుండి బొమ్మాయిపల్లి గ్రామం వరకు యాత్ర సాగింది. మొదట మొగిలి శ్రీ కామాక్షి సమేత మోగిలేశ్వర స్వామిని స్వామిని దర్శించుకుని గాండ్లపల్లి విట్టూరు బలిజిపల్లి గ్రామాల్లో ప్రజలకు అభివాదం చేస్తూ శేషాపురం గ్రామం వద్ద తెలుగుదేశం వ్యవస్థాపకులు నందమూరి తారకరామారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మహిళలతో సమావేశం జరిగినది. శేషాపురం నుండి పాలేరు ఫ్లైఓవర్ వరకు పాదయాత్ర చేపట్టి భోజన విశ్రాంతి తీసుకున్నారు. అనంతరం పాలేరు నుండి బంగారుపాలెం పాదయాత్ర చేపడుతుండగా బంగారుపాలెం మండలం జాతీయ రహదారిలో పోలీసులు సభకు అనుమతి లేదని సభ జరగకూడదని నివారించారు. ఇందులో పోలీసులు కార్యకర్తలు నాయకుల మధ్య వాగ్వాదం జరిగి తోపులాటకు దారి తీసినది. అనంతరం సమీపంలోని ఒక భవనం పైకి ఎక్కి నారా లోకేష్ ప్రసంగించారు. రాష్ట్ర ప్రభుత్వం అభివద్ధి చేసేందుకు చేతకాక రాష్ట్రాన్ని అప్పుల పాలు చేస్తోందని, గతంలో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు పలు పరిశ్రమలను ఆంధ్రప్రదేశ్‌కు తీసుకొచ్చిన ఘనత ఉందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి అమర్నాథ్ రెడ్డి, మండల తెలుగుదేశం అధ్యక్షులు జయప్రకాష్ నాయుడు, పార్లమెంట్ అధ్యక్షులు పులివర్తి నాని, మాజీ ఏఎంసీ చైర్మన్ జయచంద్రనాయుడు, మాజీ సింగల్ విండో అధ్యక్షులు హేమచంద్ర, సర్పంచులు కోక జయప్రకాష్, మురళి, అనిల్, తగవారిపల్లి ఉప సర్పంచ్ లోకనాథం నాయుడు, తెలుగుదేశం మండల ప్రధాన కార్యదర్శి బుస జనార్దన్ గౌడ్, జిల్లా బీసీ సంఘం కార్యదర్శి బుస నాగరాజు గౌడు, నాయకులు కోదండ యాదవ్, రమేష్, గిరిబాబు, రాధాకష్ణన్ నాయుడు, వంశీ చౌదరి పాల్గొన్నారు.



రాళ్లబూదుగూరు ఉప సర్పంచ్‌గా గాజుల వెంకటరమణ

ప్రజాశక్తి - శాంతిపురం

మండల పరిధిలోని రాళ్ల బూదుగూరు గ్రామపంచాయతీకి శుక్రవారం ఉప సర్పంచ్ ఎన్నిక నిర్వహించారు. 12 మంది వార్డు సభ్యులు ఉన్న ఈ పంచాయతీలో ఆరో వార్డుకు చెందిన బి.నిసార్ ను గతంలో ఉపసర్పంచ్ గా వార్డు సభ్యులు ఎన్నుకున్నారు. అయితే ఆయన మండల కోఆప్షన్ సభ్యుడిగా ఎంపిక కావడంతో ఉపసర్పంచ్ పదవికి ఆయన రాజీనామా చేశారు. దీంతో రాళ్ళబుదుగురు ఉపసర్పంచ్ ఎన్నిక అనివార్యమైంది. దీంతో 2021 లో నవంబర్ 9న ఆ వార్డు కు ఎన్నికలను నిర్వహించారు. అందులో వార్డు సభ్యుడుగా ఎస్.ఏ.వాజిద్ ఎన్నికయ్యారు. దీంతో ఉప సర్పంచ్ పదవికి ఖాళీ ఏర్పడింది. రాష్ట్ర ఎన్నికల కమిషనర్ ఉత్తర్వులు మేరకు2023 ఫిబ్రవరి 3 న స్టేజ్- 2 రిటర్నింగ్ అధికారి జి.అప్పోజి అధ్యక్షతన ఉపసర్పంచ్ ఎన్నిక నిర్వహించారు. ఈ ఎన్నికలలో 8వ వార్డు సభ్యుడిగా ఉన్న గాజుల వెంకటరమణను వార్డు సభ్యులు ఉప సర్పంచ్ గా ఓటింగ్ ద్వారా ఎన్నుకున్నారు. ఉప సర్పంచ్ గా ఎన్నికైన గాజుల వెంకటరమణ శుక్రవారం ఉప సర్పంచ్ గా ప్రమాణస్వీకారం చేశారు. అనంతరం గాజుల వెంకటరమణను మండల నేతలు వార్డు సభ్యులు శుభాకాంక్షలు తెలిపి దుశ్శాలువ కప్పి సన్మానించారు. ఈ ప్రమాణ స్వీకారోత్సవంలో ఎంపీపీ కే వసుంధర కోదండ రెడ్డి, జెడ్పిటిసి ఎస్ శ్రీనివాసులు, మండల కన్వీనర్ బుల్లెట్ దండపాణి, కోఆప్షన్ సభ్యుడు నిసార్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మి మురుగేష్, ఎంపీటీసీ లక్ష్మమ్మ, పంచాయతీ కార్యదర్శి సి వనిత పాల్గొన్నారు.

ప్రతిభకు పెద్దపీట జగనన్న విదేశీ విద్యాదీవెన

ప్రజాశక్తి - చిత్తూరుఅర్బన్

విదేశాలకు వెళ్ళే విద్యార్థులు వారి కోర్సు పూర్తి చేసుకునేలా ప్రతిభకు పెద్ద పీట వేస్తూ అర్హులైన విద్యార్థులందరికి సంతప్త స్థాయి లో జగనన్నవిదేశీ విద్యాదీవెన కార్యక్రమాన్నిపూర్తి పారదర్శకంగా అమలు చేస్తున్నామని ముఖ్యమంత్రి వై.యస్.జగన్ మోహన్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం తాడేపల్లి క్యాంపు కార్యాలయము నుండి వర్చువల్ విధానం లో జగనన్న విదేశీ విద్యాదీవెన కార్యక్రమాన్ని రాష్ట్రస్థాయిలో ఈ ఏడాది టాప్ 200 విదేశీ యూనివర్సిటీలో అడ్మిషన్లు పొందిన 213 మంది విద్యార్థులకు మొదటి విడత సాయంగా రూ.19.95 కోట్ల రూపాయలను బటన్ నొక్కి లబ్ధిదారుల ఖాతాకు జమ చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు జిల్లా సచివాలయం నుండి జిల్లా పరిషత్ చైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు, జిల్లా కలెక్టర్ యం. హరి నారాయణన్, చిత్తూరు ఎమ్మెల్యే ఎ.శ్రీనివాసులు, చిత్తూరు నగర



మేయర్ అముద, ఐసిడిఎస్ కర్నూల్ రీజియన్ చైర్ పర్సన్ శైలజా రెడ్డి పాల్గొన్నారు. జగనన్నవిదేశీ విద్యాదీవెన పథకానికి చిత్తూరు జిల్లా నుంచి ముగ్గురు ఎంపిక కాగా.. వారికి మొత్తం ప్రభుత్వం రూ.78.01 లక్షలు ఇవ్వనుండగా మొదటి విడతగా నేడు రూ.16.06 లక్షలు విడుదల చేశారు. చిత్తూరు జిల్లాలో జగనన్న విదేశీ విద్యా దీవెన కార్యక్రమం ద్వారా పలమనేరు నియోజకవర్గం గంగవరం మండలం కీలపట్ల పంచాయతీ మాదిగ పల్లె కు చెందిన పి.చందన అనే విద్యార్థి ఎం బి బి ఎస్ కజకిస్థాన్ లో నీ అల్ ఫరాభి కజఖ్ యూనివర్సిటీ చదువుకు మొత్తం రూ.24.01 లక్షలు, ఇవ్వ నుండగా మొదటి విడత లో రూ.6 లక్షలు, పుంగనూరు నియోజకవర్గం లోని సోమలకు చెందిన గీతిక కు యూనివర్సిటీ ఆఫ్ మేరీ ల్యాండ్ -164 లో సీట్ రాగా మొత్తం రూ. 26.46 లక్షలు ఖర్చు కానుండగా మొదటి విడతగా రూ. 6.61 లక్షలు,రామకుప్పం మండలంకు చెందిన లోకేష్ కు యునివర్సిటీ ఆఫ్ కాలిఫోర్నియా లో సీట్ రాగా అందుకోసం రూ .27.54 లక్షలు ఖర్చు కానుండగా అందులో 50 శాతం ఇవ్వనుండగా మొదటి విడత లో రూ.3.44 లక్షలు ఇవ్వనున్నారు.ఈ సొమ్ము విద్యార్థుల తల్లుల ఖాతాలకు జమ చేశారు.



ఉద్యోగుల సమస్యలు విజయ్‌కుమార్ దృష్టికి

చిత్తూరుఅర్బన్: రాష్ట్ర ప్రణాళిక విభాగం ప్రభుత్వం కార్యదర్శి విజయ్‌కుమార్‌ను ఎపిఎన్‌జీవో సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రాఘవులు, రఘులు శు క్రవారం జిల్లా కలెక్టరేట్‌లో మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా ఉద్యోగులకురావాల్సిన డిఏ బకాయిలు, సరండర్ సెలవులు, జిపిఎఫ్‌లోన్లు మంజూరు చేయాలని కోరారు. ఉద్యోగుల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేస్తోందని సహకరించాలని విజయ్‌కుమార్ ఎన్‌జీవో సంఘం నేతలను కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్‌జీవో సంఘం నాయకులు దేవ ప్రసాద్, రవి, ప్రసాద్, మురళి, ఆనంద్‌కుమార్, మురుగేశన్ పాల్గొన్నారు.

సిఎ ఫలితాల్లో ప్రతిభ

చిత్తూరుఅర్బన్: శుక్రవారం విడుదల చేసిన సిఏ ఫలితాల్లో జాతీయ స్థాయి సిఎం పౌండేషన్ ఫలితాలలో స్థానిక రుక్మిణి కృష్ణస్వామి విద్యాలయం జూనియర్ కళాశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారని కళాశాల కరెస్పాండెంట్ డికె బద్రినారాయణ తెలిపారు. సిఏలో తమ కళాశాల విద్యార్థులు 400 మార్కులకు గాను పూజ 271, జయదీప్ 249, లోకేష్ 235 మార్కులు సాధించారని పేర్కొన్నారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను కరెస్పాండెంట్ డికే. బద్రినారాయణ ,ప్రిన్సిపాల్ రమేష్‌బాబు సిఏ రాజేష్ అభినందించారు.





ఓటి, అలవెన్సులు వెంటనే ఇవ్వాలి : సిఐటియు

సూళ్లూరుపేట : ఆర్టీసీ కార్మికులకు బకాయి పడిన ఓటి, అలవెన్స్‌లను వెంటనే ఇవ్వాలని స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ (సిఐటియు) ఆధ్వర్యంలో సూళ్లూరుపేట డిపో వద్ద నిరసన తెలిపారు. ఓటి, అలవెన్స్‌లు, 2017 నుంచి ఆర్‌పిఎస్ అరియర్స్, లీవ్‌ఎన్‌క్యాష్‌మెంట్ వెంటనే ఇవ్వాలని డిపో అధ్యక్షులు రమణయ్య డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జోనల్ ఉపాధ్యక్షులు బి.రవి, డిపో కార్యదర్శి టి.సాల్మన్, సిఐటియు నాయకులు బి.పద్మనాభం, పి.మనోహరం, ఎస్.అల్లయ్య పాల్గొని సంఘీభావం తెలిపారు.

పోలీసులకు హీరో మోటార్స్ వితరణ

ప్రజాశక్తి - తిరుపతి సిటి

కార్పొరేట్ సామాజిక బాధ్యతలో భాగంగా హీరో మోటార్స్ యాజమాన్యం వారు 120 ద్విచక్రవాహనాలను పోలీసుశాఖకు వితరణగా శుక్రవారం అందించారు. శాంతిభద్రత పర్యవేక్షణ, ట్రాఫిక్ నియంత్రణ, తక్షణ అత్యవసర అవసరాలకు పెట్రోలింగ్ వాహనాలుగా ఉపయోగపడతాయి. ఎస్పి, కలెక్టర్‌కు వాహనాలను హీరో ఆటోమొబైల్స్ మేనేజింగ్ డైరెక్టర్ చక్రవర్తి అందించారు. ఎస్పి, కలెక్టర్లు జెండా ఊపి వాహనాలను ప్రారంభించారు. తిరుపతి పోలీసు పెరేడ్ మైదానంలో ద్విచక్రవాహనాల వితరణ కార్యక్రమం జరిగింది. హీరో మోటార్ అధినేత మోహన్‌రెడ్డి జ్యోతి ప్రజ్వలనం చేసి ప్రారంభించారు.



విభిన్న ప్రతిభావంతులకు సైకిళ్లు పంపిణీ

చిత్తూరుఅర్బన్: రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమానికి కృషి చేస్తోందని ఎంఎల్ఏ ఆరణి శ్రీనివాసులు అన్నారు. శుక్రవారం వైకాపా కార్యాలయంలో విభిన్న ప్రతిభావంతులకు మోటరు సైకిళ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విభిన్న ప్రతిభావంతులకు సంక్షేమశాఖ నేతృత్వంలో ఆరు మూడు చక్రాల మోటరు పైకిళ్లను పంపిణీ చేస్తున్నామని చెప్పారు.



అంతరాష్ట్ర వివాదాలు పెంచేలా బిజెపి కుట్రలు : సిపిఎం

చిత్తూరుఅర్బన్: తాజా కేంద్ర బడ్జెట్‌లో అప్పర్‌భద్ర ప్రాజెక్టుకు రు.5,300 కోట్లు కేటాయించడం ద్వారా కేంద్ర ప్రభుత్వం అంత:రాష్ట్ర వివాదాలను సష్టించి రాజకీయంగా లబ్ధి పొందాలనే కుట్రపూరిత వైఖరిని సిపిఎం చిత్తూరు జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తోందని జిల్లా కార్యదర్శి వాడ గంగరాజు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కేంద్ర ఆర్థిక మంత్రి తన బడ్జెట్ ప్రసంగంలో అప్పర్ భద్రకు కేటాయింపులు ప్రకటించిన అనంతరం కష్ణా, తుంగభద్ర ఆయకట్టులో గల ఆంధ్రప్రదేశ్‌లోని ప్రాజెక్టులకు నీటి లభ్యత విషయమై ప్రజల్లో పలు సందేహాలు తలెత్తుతున్నాయన్నారు. ఇప్పటికే తుంగభద్ర ఎగువ కాలువ, దిగువ కాలువ, ఆర్‌డిఎస్ఎస్, కెసి కెనాల్ ఆయకట్టులకు నీరందక పంటలు ఎండిపోవడం, కాలువ చివర ప్రాంతాలు బీడుగా మిగిలిపోతున్న నేపథ్యంలో కరువు పీడిత రాయలసీమ ప్రజానీకం కేంద్ర ప్రభుత్వ ప్రకటన పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వ అభ్యంతరాలు సైతం కేంద్రం పట్టించుకోకుండా కర్నాటక ఎన్నికల కోసం ఆంధ్రప్రదేశ్ ప్రయోజనాలను దెబ్బతీయడం గర్హనీయం.

పరిశుభ్రంగా ప్రజా మరుగుదొడ్లు : కమిషనర్

ప్రజాశక్తి - చిత్తూరుఅర్బన్

నగరంలోని ప్రజా మరుగుదొడ్లను పరిశుభ్రంగా ఉంచాలని నగర కమిషనర్ డా. జె అరుణ ప్రజారోగ్య విభాగం అధికారులను, సిబ్బందిని ఆదేశించారు. శుక్రవారం ఉదయం కమిషనర్ నగరంలోని పీసీఆర్ సర్కిల్ వద్ద ఉన్న ప్రజా మరుగుదొడ్లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. మరింత శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. అనంతరం కమిషనర్ ఎంఎస్ఆర్, దర్గా సర్కిల్, కాజూరు, ఇరువారం ప్రాంతాల్లో పారిశుధ్య పనులను తనిఖీ చేశారు. అనంతరం కమిషనర్ తేనెబండ హౌసింగ్ లేఅవుట్ ను సందర్శించారు. నిర్మాణ పనులను పరిశీలించి, లబ్ధిదారులతో మాట్లాడారు. పనులు వేగంగా జరిగేలా చూడాలని, అవసరమైన సహకారాన్ని అందిస్తామని చెప్పారు. అనంతరం ఇళ్ల నిర్మాణాల పురోగతిపై హౌసింగ్, అమినిటీ కార్యదర్శులతో సమీక్ష నిర్వహించారు. మార్చి 15 కల్లా నిర్దేశించుకున్న లక్ష్యం మేరకు ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేయించాలన్నారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ చిన్నయ్య, హౌసింగ్ ఏఈ శ్రీధర్, అమినిటీ కార్యదర్శులు పాల్గొన్నారు.

'లోకేష్ పాదయాత్ర'తో పెద్దిరెడ్డికి భయం : ఎన్‌బి సుధాకర్‌రెడ్డి

ప్రజాశక్తి - పుంగనూరు



టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ప్రారంభించిన యువ గళం పాదయాత్ర వైకాపాకు పతన యాత్రని ఆ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, పుంగనూరు నియోజకవర్గ పరిశీలకుడు డాక్టర్ ఎన్ బి సుధాకర్ రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆ విషయం అర్థం కావడం వల్లే మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి లోకేష్ పాదయాత్రను చూసి భయపడి అవాకులు చవాకులు పేలుతున్నారని అన్నారు. పెద్దిరెడ్డి శుక్రవారం మాట్లాడుతూ లోకేష్ టిడిపికి గుదిబండ అన్నారని, అయితే వైకాపా నెత్తిన బండ రాయని గుర్తిస్తే మంచిదని చెప్పారు. మరో మంత్రి ఆర్ కె రోజా అన్నట్టు లోకేష్ ఐరన్ లెగ్ కాదని వైకాపా పాలిట పెద్ద ఐరన్ రాడ్ అని చెప్పారు. లోకేష్ యువ గళం ప్రారంభం కాగానే వైకాపాలో అసమ్మతి గళం వినిపిస్తున్నదన్నారు. జగన్ అవినీతి, అణచివేత ధోరణి నచ్చని ఎమ్మెల్యేలు ఇప్పుడు ఒక్కొక్కరుగా గళం విప్పుతున్నారని తెలిపారు. నెల్లూరు ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర రెడ్డి తన ఫోన్ ట్యాపింగ్ చేశారంటూ జగన్ పై ఆరోపణలు చేస్తున్నారని చెప్పారు. అలాగే మరో ఇద్దరు ఎమ్మెల్యేలు ఆనం రామనారాయణ రెడ్డి, ఆదం ప్రభాకర్ రెడ్డి తిరుగుబాటుకు సిద్ధమవుతున్నారని చెప్పారు. ఆఖరికి జగన్ నమ్ముకున్న రెడ్డి సామాజిక వర్గం నుంచే అసమ్మతి ప్రారంభం అయ్యిందని చెప్పారు.లోకేష్ పాదయాత్రకు ప్రజలు అడుగడుగునా నీరాజనాలు పలుకుతున్నారని చెప్పారు.టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు చెప్పినట్టు రాష్ట్ర పాలన పిచ్చి వాడి చేతిలో రాయిలా మారిందన్నారు. ప్రజల్లో కూడా నిరసన ప్రారంభం అయిందన్నారు. రాష్ట్రంలో ఇప్పుడు టిడిపి గాలి వీస్తోందని చెప్పారు. ఈసారి టిడిపి ప్రభంజనంలో పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఆర్ కె రోజా కొట్టుకుని పోక తప్పదని సుధాకర్ రెడ్డి జోస్యం చెప్పారు.

బోధనేతర పనులు మినహాయించాలి

చిత్తూరు అర్బన్ : విద్యాయేతర పనుల నుండీ ఉపాధ్యాయులకు మినహాయింపు ఇవ్వాలని ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు వినాయకం కోరారు. శుక్రవారం జిల్లా విద్యాశాఖ కార్యాలయం సమీపంలోని పాఠశాల్లో జిల్లా కార్యవర్గ సమావేశం జిల్లా అధ్యక్షులు బాబు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు వినాయకం మాట్లాడుతూ అంబేద్కర్ జీవిత చరిత్రను ప్రతి తరగతి పుస్తకాలలో ముద్రించాలని అనేకసార్లు ఉన్నతాధికారులకు వినతిపత్రం ఇచ్చామన్నారు. మరుసటి సంవత్సరం పుస్తకాల్లో అంబేద్కర్ జీవిత చరిత్రను ముద్రించకపోతే ఉద్యమం వైపు అడుగులు వేస్తామన్నారు. టీచర్లపై క్రమశిక్షణా చర్యలను నిలుపుదల చేసి, ఇటీవల కాలంలో విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ క్షేత్రస్థాయిలో పాఠశాలల తనిఖీని తాము స్వాగతిస్తున్నామని, ఆ తనిఖీల సమయంలో ఉపాధ్యాయుల లోపాలపై ఆగ్రహం వ్యక్తం చేయడం, కొందరిని సస్పెండ్ చేసినట్లు కొన్ని పత్రికల్లో వార్తలు వచ్చాయన్నారు. పరిస్థితులకు కారణం విద్యేతర కార్యక్రమాల వల్లనేనని, ఉపాధ్యాయుల కొరత వలన, అన్నిటికి ఉపాధ్యాయులు నే బలి చేయడం తగదని చెప్పారు. రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ సుశీలమ్మ,జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. ప్రభాకర్, జిల్లా అదనపు కార్యదర్శి ప్రభు కుమార్ పాల్గొన్నారు.

క్షేత్రస్థాయిలో పక్కాగా ఫ్రైడే డ్రైడే కార్యక్రమాలు

ప్రజాశక్తి చిత్తూరుఅర్బన్ : నగరపాలక సంస్థ పరిధిలో "ఫ్రైడే డ్రైడే" కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో పక్కాగా చేపట్టాలని నగరపాలక ఆరోగ్య అధికారి డా. లోకేష్ చెప్పారు. నగర కమిషనర్ డా. జె అరుణ అదేశాల మేరకు శుక్రవారం నగరపాలక పరిధిలో "ఫ్రైడే డ్రైడే" కార్యక్రమాలు, ర్యాలీలు, అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించారు. 9వ వార్డు పరిధిలో నిర్వహించిన ర్యాలీని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.జి.ప్రకాషం, మలేరియా అధికారి శ్రీనివాసులు, ఎంహెచ్వో డా.లోకేష్ లు ప్రారంభించారు. ర్యాలీగా వెళ్లి కరపత్రాలు పంపిణీ చేశారు. ప్రతి గృహంలోనూ డ్రైడే పాటించడం ద్వారా రోగాల బారి నుండి తప్పించుకోవచ్చన్నారు. కార్యక్రమంలో సహాయ మలేరియా అధికారి రామచంద్రారెడ్డి, సబ్ యూనిట్ అధికారి పీరూ సాహెబ్, హెల్త్ ఎడ్యుకేటర్ కష్ణారెడ్డి, నగరపాలక వార్డు కార్యదర్శులు, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

గృహసారథులు సైనికుల్లా పనిచేయాలి



ప్రజాశక్తి - సోమల: మండలంలోని సచివాలయాల గహసారథులు ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి ప్రజల కోసమే ప్రభుత్వం అన్న సందేశాన్ని తమకు కేటాయించిన 50 కుటుంబాల వారికి తెలియజేసి సైనికుల్లా పనిచేయాలని పుంగనూరు నియోజకవర్గ పరిశీలకులు జింకా చలపతి కోరారు. శుక్రవారం మండల కేంద్రంలోని కోళ్ల ఫారం నందు మండలంలోని సచివాలయాల గహ సారథులకు ఒక్కరోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల సచివాలయాల కన్వీనర్ రాసెట్టి మధు, పెద్దిరెడ్డి, మండల స్థాయి నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-బైరెడ్డిపల్లి: మండల ప్రజా పరిషత్ కేంద్రంలో ఎం.రెడ్డప్ప ఎంపీపీ ఆధ్వర్యంలో వాలంటీర్లు, సర్పంచులకు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జగనన్న ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికీ చేరువయ్యే విధంగా చర్యలు చేపట్టాలని గ్రామ పరిధిలోని ఇద్దరు వాలంటీర్ల పరిధిలో నూతనంగా ఓ గహ సారధిని ఎంపిక చేయాలన్నారు. కార్యక్రమంలో మండల పరిధిలోని వాలంటీర్లు, పంచాయతీ సెక్రటరీలు, ఎంపీటీసీలు, సర్పంచులు పాల్గొన్నారు.

గృహ నిర్మాణాలు వేగవంతం చేయాలి



ప్రజాశక్తి -పాలసముద్రం: మండల పరిధిలోని జగనన్న కాలనీల్లో గృహనిర్మాణాలు త్వరగా పూర్తిచేయాలని ఎంపీడీవో విద్యావతి తెలిపారు, శుక్రవారం వెలుగు కార్యాలయంలో ఇంజినీరింగ్ అసిస్టెంట్లు, సంఘమిత్రలకు సమావేశం నిర్వహించారు. ఎంపీడీవో మాట్లాడుతూ మండలంలోని జగనన్న కాలనీల్లో ఇళ్లు మంజూరై నిర్మాణాలు చేపట్టని వారికి వీలైనంతగా డ్వాక్రా సంఘాలలో రుణాలు ఇప్పించాలని.. నిర్మాణ పనులు వేగవంతం చేయించాలని తెలిపారు. జగనన్న కాలనీల్లో ప్రభుత్వం సీసీరోడ్లు, విద్యుత్ , తాగునీటి సౌకర్యం కల్పిస్తోందని తెలిపారు. డ్వాక్రా సంఘాల్లోని రుణాలను సద్వినియోగం చేసుకొని ఇళ్ల నిర్మాణ పనులు పూర్తి చేయాలని సూచించారు, కార్యక్రమంలో ఏపీఎం ఫరీద్ మస్తాన్, సీసీ చిరంజీవి, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు, సంఘమిత్రలు పాల్గొన్నారు.

ఎంపీపీ ఎన్నిక మరోసారి వాయిదా



ప్రజాశక్తి-రామకుప్పం: రామకుప్పం మండల పరిషత్ అధ్యక్ష ఎన్నిక శుక్రవారం ఎంపీటీసీ సభ్యులు హాజరుకాకపోవడంతో మరోసారి వాయిదా పడింది. ఎన్నికల అధికారి పురుషోత్తం, ఎంపీడీవో రాధాకష్ణ, ఎస్సై కృష్ణయ్య సహకారంతో మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఎన్నిక ప్రక్రియ చేపట్టారు. ఏడాది క్రితం మనేంద్రం ఎంపీటీసీ సభ్యురాలు శాంతకుమారిని ఎంపీపీగా.. రామకుప్పం-2 సెగ్మెంట్ ఎంపీటీసీ సుబ్రహ్మణ్యంను మొదటి వైస్ ఎంపీపీగా ఎంపికచేశారు. అయితే కొద్దిరోజులకే ఎంపీపీ శాంతకుమారి అనారోగ్యంతో మతిచెందారు. దీంతో సుబ్రహ్మణ్యానికి ఎంపీపీగా బాధ్యతలు అప్పగించారు. ప్రస్తుతం ఎంపీపీ ఎన్నిక కోసం అధికారులు చర్యలు చేపట్టాగా సభ్యులు హాజరుకాలేదు.

సచివాలయ సిబ్బంది బాధ్యతగా పనిచేయాలి



ప్రజాశక్తి-కార్వేటినగరం: సచివాలయ సిబ్బంది విధి నిర్వాహణలో బాధ్యతగా పనిచేయాలని ఎంపీడీవో మోహనమురళీ అన్నారు. శుక్రవారం ఎంపీడీవో కార్యాలయంలో వెల్ఫేర్ డైరీని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన సచివాలయ వ్యవస్థను సిబ్బంది అభివద్ధి పథంలో నడిపించి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని పిలుపునిచ్చారు. విధి నిర్వాహణలో సమయపాలన పాటించి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఆదేశించారు. అలాగే ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన వారిని విధిగా గుర్తించి వారికి అందజేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వెల్ఫేర్ అసిస్టెంట్లు ఉన్నారు.

పూర్వ విద్యార్థుల దాతృత్వం



ప్రజాశక్తి-కార్వేటినగరం: పాఠశాల పూర్వ విద్యార్థుల దాతత్వం అభినందనీయమని ఆర్కేఎస్సార్ ఉన్నత పాఠశాల హెచ్ఎం వైవీ వసుమతీదేవీ అన్నారు. శుక్రవారం 1986-87లో పదో తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులైన ప్రసాద్, పద్మజ, పంకజరాణి, రాజశేఖర్, హరిబాస్కర్, ఆనంద్ ఏటా హిందీ భాషా దినోత్సవాలకు రూ.25 వేలు పాఠశాల ఖాతాలో పిక్సిడ్ డిపాజిట్ చేశారు. ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ చదువుకున్న పాఠశాల అభివద్ధి కోసం పూర్వ విద్యార్థులు ఆర్థిక సహాయం అందించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. పాఠశాల ఖాతాలో డిపాజిట్ చేసిన నగదుపై వచ్చే వడ్డీని ఏటా హిందీ బాషా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకోవాలని దాతలు తెలిపారు. అలాగే పంకజరాణి తల్లిదండ్రులు ఇరగం గురుస్వామి, మునిలక్ష్మమ్మ జ్ఞాపకార్థం పాఠశాలకు రూ.20 వేలు విలువ చేసే ప్రింటర్‌ను అందించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అభినందనలు



ప్రజాశక్తి-వెదురుకుప్పం: వెదురుకుప్పం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు గీతిక(ఏడో తరగతి), వంశీ(పదో తరగతి)లు వి.కోటలో జరిగిన విజ్ఞాన మేళాలో ప్రతిభ చూపడంతో ప్రధానోపాధ్యాయులు వెంకటరమణారెడ్డి శుక్రవారం అభినందనలు తెలిపారు. ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కళాతపస్వికి ఘన నివాళి



ప్రజాశక్తి-పలమనేరు: తెలుగు వారి సంస్కృతి సంప్రదాయాలను చిత్ర పరిశ్రమ ద్వారా విశ్వవ్యాప్తం చేసిన కళాతపస్వి కె.విశ్వనాథ్ కు తెలుగు సాహిత్య సాంస్కతిక సమితి కళామందిరంలో శుక్రవారం ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో సంస్థ అధ్యక్ష కార్యదరులు తులసినాధం నాయుడు, పుష్ప, మల్లంపల్లి, నరేంద్ర, శివశంకర్ రెడ్డి తదితయి పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీల్లో విద్యార్థుల ప్రతిభ



ప్రజాశక్తి-పెద్దపంజాణి: రాష్ట్రస్థాయి క్రీడా పోటీల్లో మండలంలోని మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాల విద్యార్థులు ప్రతిభ చూపినట్లు పాఠశాల ప్రిన్సిపల్ జ్యోత్స్న ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జనవరి 29, 30, 31వ తేదీల్లో రాష్ట్రంలోని గురుకుల పాఠశాల విద్యార్థినులకు విశాఖపట్టణం జిల్లాలోని సింహాచలంలో నిర్వహించిన క్రీడా పోటీల్లో వీరు పాల్గొన్నట్లు ఆమె పేర్కొన్నారు. గ్రూప్ స్థాయిలో బాలికల విభాగంలో హ్యాండ్‌బాల్‌లో మొదటి స్థానం, అథ్లెటిక్స్ గ్రూపు ఈవెంట్ రిలేలో రెండో స్థానం చిత్తూరు జిల్లా విద్యార్థినులు ప్రతిభ చాటినట్లు ఆమె పేర్కొన్నారు. అలాగే వ్యక్తిగత బాలికల విభాగంలో పెద్దపంజాణి విద్యార్థిని కె. జ్యోతిశ్రీ జావిలిన్లో మొదటి స్థానం, 400 మీటర్లు, 200 మీటర్ల పరుగు పందెంలో 1, 2వ స్థానం, లాంగ్ జంప్ 2 వ స్థానం, షాట్పుట్ లో 3వ స్థానం సాధించి రాష్ట్రస్థాయి బాలికల వ్యక్తిగత విభాగంలో ఛాంపియన్షిప్ సాధించిన విద్యార్థినులను, వ్యాయామ ఉపాధ్యాయులు, కన్వీనర్ సోమశేఖర్, ఉపాధ్యాయులు అభినందించారు.

వైభవోపేతంగా విగ్రహాల ప్రతిష్ట



ప్రజాశక్తి-పులిచెర్ల : జాండ్రపేటలో కొలువైన శ్రీమల్లేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో శుక్రవారం శ్రీ మహాగణపతి, దక్షిణామూర్తి, మహావిష్ణువు, బ్రహ్మ, దుర్గామాత, విగ్రహాలను ప్రతిష్ఠించి కుంభాభిషేక వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఉదయం విగ్రహాల ప్రాణ ప్రతిష్ట, కలశ హోమం, మూల మంత్ర హోమం, పూర్ణాహుతి, కుంబాభిషేకం, విశేషాలంకరణ, మహా మంగళహారతి, తీర్థప్రసాదాలు అందించారు. విగ్రహాల దాత కమ్మపల్లికి చెందిన మునిశేఖర్‌నాయుడు కుటుంబ సభ్యులు, ఆలయ ప్రధాన అర్చకులు రాజశేఖర్ దీక్షితులు, సోమశేఖర్ దీక్షితులు, చక్రధర్ శర్మ, మల్లేష్ భరద్వాజ్, భక్తులు పాల్గొన్నారు.

టెన్త్‌లో ఉత్తమ ఫలితాలు సాధించాలి




పులిచెర్ల-ప్రజాశక్తి: పదో తరగతిలో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని జిల్లా సమగ్ర శిక్ష ఎంఐఎస్ కో ఆర్డినేటర్ గుణశేఖర్ రెడ్డి తెలిపారు. పులిచెర్ల మండలం కల్లూరు జడ్పీ ఉన్నత పాఠశాలను శుక్రవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. తరగతి గదుల్లోకి వెళ్లి విద్యార్థులతో మాట్లాడారు. సబ్జెక్టులపై ప్రశ్నలు వేసి విద్యార్థుల సామర్థ్యాలను గుర్తించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టెన్త్ విద్యార్థులు సబ్జెక్టుల వారీగా జరిగిన పాఠాలపై రివిజన్ చేపట్టాలన్నారు. ప్రతి విద్యార్థి సబ్జెక్టులో తనకు తగ్గిన మార్కులపై విశ్లేషణ చేసుకోవాలని.. రాబోవు పరీక్షల్లో మరిన్ని మార్కులు సాధించేందుకు తర్ఫీదు కావాలన్నారు. ఉపాధ్యాయులు అందించే భోధనపై ఏకాగ్రత పెట్టాలని, క్రమశిక్షణతో విద్యను అభ్యసిస్తే ఉత్తమ ఫలితాలు సాధ్యమన్నారు. మరుగుదొడ్లను సక్రమంగా ఉపయోగించుకోవాలని తెలిపారు.

గ్రామీణ విద్యార్థులను ప్రోత్సహించాలి



ప్రజాశక్తి-పెద్దపంజాణి: మండలంలోని ప్రభుత్వ పాఠశాల చదువుతున్న గ్రామీణ విద్యార్థులను అన్ని రంగాల్లో ప్రోత్సహించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులదని ఎంపీపీ రెడ్డప్ప అన్నారు. శుక్రవారం మండలంలోని అమ్మరాజుపల్లి పంచాయితీ,కురప్పల్లిలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేశారు. విద్యార్థుల హాజరు, మధ్యాహ్న భోజనం పథకం అమలు వంటి విషయాలను స్థానిక ఉపాధ్యాయులు జయరామయ్యను అడిగి తెలుసుకొన్నారు. కార్యక్రమంలో చామనేరు పంచాయతీ ఉప సర్పంచ్ రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ నుంచి వైసీపీలోకి చేరిక



ప్రజాశక్తి-రొంపిచెర్ల: గానుగచింత గ్రామ పంచాయతీలోని వంకిరెడ్డిగారిపల్లికి చెందిన చెన్నూరు సుబ్బరామయ్య, జయమ్మ, కొమ్మేవాండ్ల పల్లికి చెందిన గోవింద రెడ్డి, లక్ష్మీదేవిలు టీడీపీ నుంచి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సమక్షంలో వైసీపీలో చేరారు. తెలుగుదేశం పార్టీలో 40 సంవత్సరాలుగా ఉన్నామని అయితే మాకు ఎలాంటి లబ్ధి చేకూరింది, ఒరిగిందేమీ లేదని అన్నారు. మూడేళ్ల వైఎస్ఆర్సీపీ పాలనలో రూ. లక్షలలో లబ్ధి చేకూరిందని అన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ చిచ్చిలి పురుషోత్తంరెడ్డి, జడ్పీటీసీ రెడ్డీశ్వర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ విజయశేఖర్, సర్పంచులు ఇబ్రహీం ఖాన్, హేమలత, ఎంపీటీసీ రమణమ్మ, ఎంపీడీవో రాజేంద్ర, తహశీల్దార్ అమరనాథ్, సీఐ ఆశీర్వాదం, ఎస్ఐలు శ్రీనివాస్, రవిప్రకాష్ రెడ్డి, నాయకులు బాబు, జయరామయ్య, రాసారాయనాయుడు, కమలాపురం శ్రీదేవి రెడ్డి, విమల, గిరిజమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఈ-పంట నమోదుపై తనిఖీ



ప్రజాశక్తి-బైరెడ్డిపల్లి: ఆలపల్లి, గంగినయనపల్లి గ్రామాలలో శుక్రవారం సహాయ వ్యవసాయ సంచాలకులు(ఏ.డి.ఏ) అన్నపర్ణ దేవి ఈ పంట నమోదుపై ఆరా తీశారు. వ్యవసాయ సహాయకులు నమోదు చేసిన మేరకు పంట సాగులో ఉందా.. లేదా తనిఖీ చేశారు. అనంతరం అన్నపూర్ణ దేవి మాట్లాడుతూ ఇంకా ఎవరైనా రైతులు మిగిలి ఉంటే తప్పనిసరిగా ఈ-పంట నమోదు చేసుకోవాలన్నారు. అలాగే ఈకేవైసీ చేసుకోవాలన్నారు. అలా చేసుకున్న రైతులకు మాత్రమే క్రాప్ ఇన్స్రెన్సు, సున్నా వడ్డీ రుణాలు, పంట మద్దతు ధర లభిస్తుందన్నారు. కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి మునికష్ణ, వ్యవసాయ సహాయకులు ముషారఫ్, ఝాన్సీ, రైతులు పాల్గొన్నారు.

ఉగాదిలోపు ఇళ్ల నిర్మాణ పనులు



ప్రజాశక్తి-గంగాధరనెల్లూరు: మండలంలో జరుగుతున్న జగనన్న ఇళ్ల నిర్మాణ పనులను ఉగాదిలోపు పూర్తి చేయాలని ఎంపీపీ అనిత, ఎంపీడీవో శ్రీదేవి, తహశీల్దారు ఇన్బనాధన్ కోరారు. గంగాధరనెల్లూరు పంచాయతీలో రామానాయుడుపల్లి, వింజం పంచాయతీ ఆవలాపురం వద్ద కొత్తగా జరుగుతున్న ఇళ్ల నిర్మాణ పనులను ఎంపీపీతో పాటు అధికారులు శుక్రవారం తనిఖీ చేశారు. అలాగే ఆవలాపురం ఎంపీపీ స్కూల్ ని తనిఖీ చేసి మధ్యాహ్నం భోజనం నాణ్యతను పరిశీలించారు. కార్యక్రమంలో ఏపీఎం చిరంజీవి, వర్క్ ఇన్‌స్పెక్టర్ గీత, సెక్రటరీలు అంజాద్ బాషా, చిట్టెమ్మ, వీఆర్వో ఫాతిమా,రవి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఎంపీడీవో శ్రీనివాస్‌కు సన్మానం




ప్రజాశక్తి-పెద్దపంజాణి: పెద్దపంజాణి ఎంపీడీవో తూతీక శ్రీనివాస్ విశ్వనాథను శంక్రాయలపేట నాయకులు సచివాలయ సిబ్బంది, శివాడి వైసీపీ నాయకులు సురేష్, ఉప సర్పంచ్ కష్ణమూర్తి శుక్రవారం ఘనంగా సన్మానించారు. సచివాలయం పరిధిలో జరుగుతున్న అభివద్ధి పనులకు ప్రతిఒక్కరూ సహకారం అందించాలని ఎంపీడీవో తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పవన్ కుమార్, గ్రామ రెవెన్యూ అధికారి శివకుమార్, సచివాలయ సిబ్బంది, వాలంటరీస్ పాల్గొన్నారు.

దర్శకులు విశ్వనాథ్ మృతికి సంతాపం

ప్రజాశక్తి-నగరి: కళాతపస్వి, దర్శకులు, నటులు విశ్వనాథ్ మరణం తనని తీవ్ర దిగ్బ్రాంతికి గురి చేసిందని, ఆయన పేరుకు తగ్గట్టుగానే సినిమాపై ప్రేమతో తపస్సు చేసి తన సినిమాలతో తెలుగు చిత్ర పరిశ్రమకు అత్యుత్తమ చిత్రాలను అందించారని మంత్రి ఆర్కే రోజా తెలిపారు. విశ్వనాథ్‌తో పాటు తాను వజ్రం అనే సినిమాలో కలిసి నటించానని, విశ్వనాథ్ దర్శకత్వంలో నటించకపోయినా ఆయనతోపాటు కలిసి స్క్రీన్ షేర్ చేసుకోవడం తనకి ఎంతో సంతృప్తినిచ్చిందని వివరించారు.

గ్రామాలకు రహదారుల నిర్మాణానికి చర్యలు



ప్రజాశక్తి-యాదమరి: దాసరపల్లి పంచాయతీ పరిధిలో శుక్రవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే ఎంఎస్ బాబు పాల్గొన్నారు. మొలకమడుగు, దాసరపల్లి ఎస్టీ కాలనీలకు రోడ్లు వేయించాలని విన్నవించారు. స్పందించిన ఆయన వెంటనే రోడ్డు నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం గ్రామంలో ప్రతి గడప వద్దకు వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. దాసరపల్లి గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థను మరింత మెరుగు పర్చాలని ప్రజలు వారి దష్టి తీసుకొచ్చారు. గ్రామంలో అర్హులైన వారికి పక్కా ఇండ్లు మంజూరు చేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ ఛైర్మన్ బి ధనుంజయ రెడ్డి, యాదమరి మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు సురేష్ బాబు, ఉపాధ్యక్షులు హరి నారాయణ రెడ్డి, రవీంద్ర, తహశీల్దారు చిట్టిబాబు, ఎంపీడీవో శివరాజ్, ఎస్ఐ సుమన్, ఏపీఎం కల్పలతరెడ్డి, హౌసింగ్ ఏఈ రవి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రామకుప్పం ఎస్ఐగా కృష్ణయ్య



ప్రజాశక్తి-రామకుప్పం: రామకుప్పం నూతన ఎస్ఐగా బి.కృష్ణయ్య శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేస్తున్న ఉమా మహేశ్వర్ రెడ్డి బదిలీపై వీఆర్‌కు వెళ్లారు. చిత్తూరు వీఆర్ లో విధులు నిర్వహిస్తున్న కృష్ణయ్యను ఉన్నతాధికారులు రామకుప్పం ఎస్ఐ గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఎస్ ఐ మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతలకు ప్రజలు సహకరించాలన్నారు. అక్రమ రవాణాలను అరికట్టేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతిఒక్కరూ ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు విధిగా హెల్మెట్లు ధరించి ప్రమాదాలను నివారించాలన్నారు. నాటు సారా తయారీ, దొంగతనాలు, దోపిడీ, జూదం, అక్రమ బియ్యం రవాణా తదితర వాటిపై అరికడతామన్నారు.

మహాసభలను జయప్రదం చేయాలి

ప్రజాశక్తి-పలమనేరు: ఐఎఫ్‌టీయూ ఆల్‌ఇండియా మహాసభలను జయప్రదం చేయాలని ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాయపునేని హరికృష్ణ పిలుపునిచ్చారు. శుక్రవారం పలమనేరు పట్టణంలోని రోడ్డు భవనాల గెస్ట్ హౌస్ ఆవరణలో వి ఆర్ జ్యోతి అధ్యక్షతన నియోజకవర్గ ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏప్రిల్ 16, 17, 18 తేదీలలో తిరుపతి పట్టణం నందు మహాసభలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సమావేశాలకు 30 రాష్ట్రాల నుంచి ప్రతినిధులు హాజరవుతున్నారని, ఇప్పటివరకు సాధించిన విజయాలు, భవిష్యత్తు ప్రణాళికలను ఈ మహాసభల ద్వారా ప్రతినిధులు చర్చించి నిర్ణయాలు చేస్తారని పేర్కొన్నారు. చిత్తూరు జిల్లా కార్యదర్శి సురేంద్ర, సిపిఐ (ఎంఎల్) న్యూ డెమొక్రసీ తిరుపతి జిల్లా కార్యదర్శి కొత్తపల్లి సుబ్రహ్మణ్యం, తిరుపతి జిల్లా కార్యవర్గ సభ్యులు వెంకటరత్నం, స్థానిక నాయకులు యోగేష్, ఉమాపతి, ఇర్షాద్, సుబ్బమ్మ, వెంకటరత్న, శకుంతల, జానకి పాల్గొన్నారు.

హామీలను అమలు చేసిన ఘనత జగన్‌దే..!



ప్రజాశక్తి-రొంపిచెర్ల: ఎన్నికల హామీలు అమలు చేయడంలో దేశంలోనే ఏ ముఖ్యమంత్రి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డితో పోటీపడలేరని అటవీ, విద్యుత్, భూగర్భ గనుల శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నారు. చిత్తూరు జిల్లాలోని రొంపిచెర్ల మండలంలో పల్లెబాట కార్యక్రమంలో పర్యటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను సీఎం జగన్ 95 శాతం పైగా అమలు చేశారని అన్నారు. ఎన్నికల హామీల అమలులో దేశంలోనే ఏ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డితో పోటీ పడలేరని చెప్పారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఐదు సంవత్సరాలు పూర్తి అయిన హామీలను అమలు చేయని ముఖ్యమంత్రులను చూశామన్నారు. సీఎంగా ప్రమాణ స్వీకారం చేసిన మొదటి సంవత్సరం నుంచి ఎన్నికల హామీలను అమలు చేసిన ఘనత జగన్మోహన్ రెడ్డిదే అన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ పాలన పారదర్శకంగా జరుగుతుందని.. ఎటువంటి అవినీతికి తావులేదని పేదలకు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని తెలిపారు. గతంలో చంద్రబాబు హామీలలో మాదిగిగా పెన్షన్ల కోసం క్యూలైన్లలో నిలుచుకోవాల్సిన అవసరం లేదని అన్నారు. కేవలం పేదరికాన్ని కొలమానంగా తీసుకొని పార్టీలకు అతీతంగా పథకాలను అందిస్తున్నామని తెలిపారు. గతంలో ఎన్నడూ లేని విధంగా నియోజకవర్గ అభివద్ధి సాగుతుందని అన్నారు. ప్రతి పొలానికి సాగునీరు అందించేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ చిచ్చిలి పురుషోత్తం రెడ్డి, జడ్పీటీసీ రెడ్డీశ్వర్ రెడ్డి, సింగిల్‌విండో ఛైర్మన్ హరినాథ్ రెడ్డి, వైస్ ఎంపీపీ విజయ్ శేఖర్ బాబు, నాయకులు దేవులపల్లి వెంకటరమణారెడ్డి, చంద్రమోహన్ రెడ్డి, రాష్ట్ర వైఎస్ఆర్సిపి కార్యదర్శి సలీంబాషా, మండల కన్వీనర్ చెంచురెడ్డి, సర్పంచులు జీవలత, హేమలత, ఇబ్రహీం ఖాన్, నాగిరెడ్డి, విశ్వనాథరెడ్డి, మదన్మోహన్ రెడ్డి, ఏ పి పి సుధాకర్ రెడ్డి,ఉమాపతి రెడ్డి, శ్రీధర్ బాబు, గిరిజమ్మ, వైసీపీ కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

రొంపిచెర్ల: పేదలాభివృద్దే ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నారు. ఆయన పల్లెబాట కార్యక్రమంలో భాగంగా శుక్రవారం గానుగచింత, మోటుమల్లెల, బోడిపాటివారి పల్లి గ్రామపంచాయతీలలో పర్యటించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ సీఎం జగన్మోహన్ రెడ్డి పేదలను అన్ని రంగాల్లో అభివద్ధి చేస్తున్నారని అన్నారు. మోటుమల్లెల రైతు భరోసా కేంద్ర వ్యవసాయ సహాయకులు నరసింహులు ఈ క్రాప్ నమోదు చేయడం లేదని రైతులు మంత్రి పెద్దిరెడ్డికి ఫిర్యాదు చేశారు. గొల్లపల్లి అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించిన సీమంతాల కార్యక్రమంలో పాల్గొన్నారు.

శ్మశానాల ఏర్పాటుకు చర్యలు



ప్రజాశక్తి-గంగాధరనెల్లూరు: దళితవాడలలో శ్మశాన వాటికల ఏర్పాటుకు సంబంధించి తహశీల్దార్లు భూమి గుర్తించే ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ హరి నారాయణన్ పేర్కొన్నారు. శుక్రవారం సాయంత్రం జిల్లా కలెక్టర్, జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ తో కలిసి గ్రామాల్లోని దళిత వాడలలో శ్మశాన వాటికల ఏర్పాటు, అసైన్మెంట్ భూముల పరిశీలన, ఇతర రెవెన్యూ సంబంధిత అంశాలపై పరిశీలిం చారు. కలెక్టర్ మాట్లాడుతూ రీసర్వే కి సంబంధించి క్షేత్రస్థాయిలో ఈ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని రైతులతో సమ న్వయం చేసుకొని సర్వేయర్లు వేగవంతం చేయాలని తెలిపారు. జగనన్న హౌసింగ్ లేఔట్‌లో గహ నిర్మాణాల పురోగతిని పెంచాలని ఇంజినీరింగ్ అసిస్టెంట్లను ఆదేశించారు. కార్యక్రమంలో ఆర్డీవో రేణుక, పెద్దకాల్వ సర్పంచ్ ఏకాంబరం, తహశీల్దార్ ఇన్బనాధన్, ఎంపీడీవో శ్రీదేవి, మండల సర్వేయర్ సునీత, ఏఈ గాయత్రి , రీసర్వే డీటీ చంద్రశేఖర్, ఈవోపీఆర్డీ శివయ్య, మండల, సచివాలయం అధికారులు పాల్గొన్నారు.

ఎస్ఆర్ పురం: చిన్న తయ్యారు, శెట్టివనత్తం, క్షీర సముద్రం గ్రామాల్లో జిల్లా కలెక్టర్ హరినారాయణన్, జాయింట్ కలెక్టర్ వెంకటేశ్వర్లు పర్యటించారు. రాష్ట్ర ప్రభుత్వం దళితవాడల్లో శ్మశాన వాటికల ఏర్పాటుకు అధిక ప్రాధాన్యత ఇస్తోందని.. అధికారులు భూమిని గుర్తించే ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. తహశీల్దారు షబీర్‌బాషా, ఎంపీడీవో కష్ణయ్య, ఆర్ఐ త్యాగరాజ్ తదితరులు పాల్గొన్నారు.

కర్ణాటక మద్యం స్వాధీనం

ప్రజాశక్తి-సోమల: బూరగమాను సమీపంలో రామచంద్ర అనే వ్యక్తి కర్ణాటక నుంచి మద్యాన్ని అక్రమంగా తీసుకొచ్చి ద్విచక్ర వాహనంలో తరలిస్తూ ఉండగా ముందస్తు సమాచారం మేరకు సోమల పోలీసులు దాడి చేసి కర్ణాటక మద్యంతో పాటు ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకొన్నారు. రామచంద్రను అరెస్టు చేసి రిమాండుకు తరలించినట్లు సమాచారం.

మహిళల జోలికొస్తే ఉపేక్షించేది లేదు

ప్రజాశక్తి-పలమనేరు: సంక్షేమ పథకాలు తమకు అందడం లేదని యువగళం పాదయాత్రలో నారా లోకేష్ తో తెలియజేసినందుకు ఓ మహిళ పై వాలంటీర్, పోలీసులు కక్ష్య సాధింపు చర్యలు మానుకోవాలని, ఆ కుటుంబానికి అండగా ఉంటామని, మహిళలు జోలికొస్తే ఉపేక్షించేది లేదని టిడిపి తెలుగు మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు కార్జాల అరుణ హెచ్చరించారు. పలమనేరు పట్టణంలోని టీడీపీ పార్టీ కార్యాలయంలో జిల్లా పార్టీ అధ్యక్షురాలు కార్జాల అరుణ బాధితురాలు రాణెమ్మతో కలిసి శుక్ర వారం విలేకరుల సమావేశం నిర్వహించారు. వి.కోట మండలం ఎస్.బండపల్లికు చెందిన దళిత కులానికి చెందిన వెంకటేష్ భార్య రాణెమ్మ తనకు జరిగిన అన్యాయంపై లోకేష్ బాబు ఎదుట తనకు ఎదురైన అంశాలను తెలియజేసింది. దీంతో వాలంటీర్లు రాణెమ్మ ఇంటి వద్దకెళ్లి బెదిరింపులు చేయడంతో పాటు పోలీసుల నుంచి హెచ్చరికలు రావడంతో ఆమె తనకు అండగా నిలవాలని టీడీపీ మహిళా విభాగాన్ని ఆశ్రయించిందని తెలిపారు.